## అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయాలి

**-విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఆదేశం**

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి సంబందిత అదికారులను అదేశించారు.బుదవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలోని డబుల్ బెడ్ రూం పనులపై సమీక్ష సమావేవం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలలను సాకారం చేసేందుకు సిఎం కెసిఆర్ చేపట్టిన బృహత్తర పథకమే డబుల్ బేడ్ రూం ఇండ్ల పథకమన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పనులను త్వరగాపూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఇళ్ల నిర్మాణం కోసం కాంట్రాక్టరులు ముందుకు రాని చోట ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలన్నారు. జిల్లాలోని నిర్మించిన ఇళ్లను పూర్తి స్థాయిలోఅర్హులైన లబ్దిదారులకు అందజే శాయలన్నారు.కొత్తగాఇళ్లు నిర్మిస్తున్న ప్రాంతాల్లోకనీస సౌకర్యాలైన రోడ్లు,మంచినీరు, విద్యుత్,డ్రైనేజీ సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడెక్కడ పూర్తి కాని ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏమ్మేల్యేలు అర్‌కె పూడి గాంధీ, సుధీర్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రె డ్డి, ప్రకాష్‌గౌడ్, అంజయ్య యాదవ్, కాలే యాదయ్య,జిల్లా కలెక్టర్ హరిష్,అదనపు కలెక్టర్ ప్రతీక్‌జై న్, అర్డిఓలు వెంకటచారి, రాజేశ్వరి, వేణుమాదవరావు, సూరజ్, హౌసింగ్ అధికారి రాజేశ్వర్‌రెడ్డి, సంబందిత అధికారులు పాల్గోన్నారు.

## చోరీ కేసులపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఐటికోర్ టీమ్,డిసిఆర్‌బి,సిసిఎస్,ఫింగర్ ప్రింట్స్,క్ల్యూస్ టీమ్ అధికారులతో జిల్లా ఎస్పీ కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిం ది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....చోరీ కేసులను తగ్గించడం మరియు నమోదు అయిన చోరీ కేసులను త్వరగా ఛేదించడానికి చేయాల్సిన కార్యాలచరణ అని,ఐటి కోర్ టీమ్,డిసిఆర్‌బి, సిసిఎస్, ఫింగర్ ప్రింట్స్,క్ల్యూస్ టీమ్ అధికారులు ఒకరితో ఒకరు సమన్వయంతో పని చేసి చోరీ కేసులు త్వరగా ఛేదించాలని దొంగతనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎస్పీ తెలిపారు. దొంగతనలు అయినప్పుడు అధికారులు క్రైమ్ సీన్‌ను జాగ్రత్తగా పరిశీలించి అది ఏ రకమైన నేరమా అంచనా వేయాలని,చోరీ కేసులను నివారించుటకు,ఛేదించుటకు పోలీస్ అధికారులు అందరూ కలిసి పని చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మురళీధర్,కోర్ టీమ్ ఇన్స్‌పె క్టర్ శ్రీనివాస్ రావు,సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ దాసు,ఆంజనేయులు,డిసిఆర్‌బి ఎస్‌ఐలు,ఫింగర్ ప్రింట్స్, క్ల్యూస్ టీమ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## భారీ వర్షంతో కాకరవాణికి ప్రాజెక్టు వరద

**బొంరాస్‌పేట్,ఏప్రిల్26,ప్రభాతవార్త ;**

మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో బొంరా స్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామం లోని కాకరవాణి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చిచేరుతుంది. ప్రాజెక్టు కు పైభాగంలో ఉన్న దోమ మండ లం నుండి భారీగా వరదనీరు వస్తుం డంతో ప్రాజెక్టు వేసవి కాలంలోను నీరు నిల్వపెరగడంతో రైతులు సం తోషం వ్యక్తం చేశారు.

.ప్రాజెక్టులోకి చేరుతున్న వరదప్రవాహం

# పూర్తిస్థాయిలో అధికారుల నియామకం

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**పభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు పూర్తిస్థాయిలో బూత్ స్థాయి అధికారు లనే నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలి పారు.బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ సీఈఓ రవి కిరణ్,డిప్యూటీ సీఈఓ అబ్దుల్లా హామీద్‌లతో కలిసి బిఎల్ఓల నియామకం ఎఫ్ఎల్‌సి తయారీ డిఎల్ఎంటి టిమ్స్ గుర్తింపు ఓటర్ తొలిగింపుల ధ్రువీకరణ,రాజకీయ పార్టీల వారపు సమావేశాలు గత సంవత్సరం తక్కువగా పోలింగ్ అయిన ప్రాంతా ల్లో అవగాహన ,జిల్లా ఎన్నిక అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందం,ఎపిక్ కార్డుల ప్రింటింగ్ 6మంది ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న ఇళ్లను గుర్తించి ధ్రువీకరించడం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో 1130 పోలింగ్ బూత్ లకు బిఎల్ఓలను నియమించడం జరిగిందని ఇప్పటికి 815 మంది బిఎల్‌వో యాప్‌లో లాగిన్ కావడం జరిగిందని తెలిపారు.ఇంకా 315 మంది లాగిన్ కావాల్సి ఉండగా ఈ ప్రక్రియను రెండు రోజు ల్లో పూర్తి చేస్తామని సీఈఓకు కలెక్టర్ వివరించారు.

తదనంతరం ఎన్నికల విభాగానికి సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ... గతంలో జరిగిన ఎన్నికల్లో తక్కువగా పోలింగ్ అయిన నియోజకవర్గాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం కేంద్రంగా తీసుకొని సోషల్ మీడియా బృందాన్ని ఏ ర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఓటు ప్రాధా న్యతను సూచిస్తూ ఫేస్ బుక్,ఇన్‌స్టాగ్రామ్,ట్వీట్టర్, వాట్సాప్‌లతో ఇతర సామాజిక మాధ్య మాల్లో పెద్ద మొత్తంలో అవగాహన కల్పిం చేందుకు చర్యలు తీసుకో వాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి కోటా జీ,వికారాబాద్ ఆర్డిఓ విజ యకుమారి,ఎన్నికల విభాగం తహసీల్దార్ వాహిదా ఖాతున్, రవీం దర్ ,దత్‌లు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటుధర కల్పించేందుకు ధాన్యం కేంద్రాలు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్, మాదారం గ్రామాల్లో బుధవారం ఆయన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డితో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తిరుమలయ్యబండ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి వడ్ల తూకం వేసి కొనుగోలు ప్రక్రియను అందుబాటులోకి తెచ్చారు. రైతులు దళారులను, రైస్‌మిల్లర్లను ఆశ్రయించకుండా సర్కార్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాము పండించిన వడ్లను వి క్రయించుకోవాలని ఆయన సూచించారు. వరి ఏ గ్రేడ్ రకానికి రూ.2,060లు, సాధారణ రకానికి రూ.2,040లు కనీస మద్దతు ధర చెల్లింస్తుందని సకాలం లో రైతుల ఖాతాలో జమ చేసేవిధంగా అధికారులు శ్రద్ధ వహించాల ని పేర్కొన్నారు. రైతుల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ, ఉచిత కరెంట్ వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు.

ఎదులాబాద్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్, ఏసీ నర్సింహ్మారెడ్డి

ఈకార్యక్రమంలో జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు నారెడ్డి నందారెడ్డి, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ మధుకర్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీనివాసమూర్తి, డిఎస్ఓ ధర్మజ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఏడిఏ వెంకట్‌రాంరెడ్డి, సేల్స్ మేనేజర్ పాండురంగం, జిల్లా రైతుబంధుస మితి సభ్యులు డొంకెన భిక్షపతి గౌడ్, వ్యవసాయాధికారి ఎంఎ.బాసిత్, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, నల్లోళ్ల యాదగిరి, ఉప సర్పంచ్ ఉప్పు లింగేశ్వర రావు, సహకార సంఘం డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మా రెడ్డి, ఏఈఓ సురేశ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, నాయ కులు, రైతులు పాల్గొన్నారు.

## మంబాపూర్ గ్రామపంచాయతీలో
# రూ.10.20 లక్షల నిధులు దుర్వినియోగం

**-నిధుల దుర్వినియోగం పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి : ఎంపిటిసి**
**-తన సంతకాన్ని పంచాయతీ కార్యదర్శి పోర్జరి చేశారు : సర్పంచ్**

**పెద్దేముల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ గ్రామపంచాయతీలో (విడబ్లుఎస్‌సి) విలేజ్ వాటర్,సానిటేషన్ కమిటి ఖాతా నుంచి సెప్టెంబర్ 9, 2022 నుం చి డిసెంబర్ 8, 2022 వరకు రూ.10.20 లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు తెలిసింది.అయితే గ్రామంలో నిర్మించుకుంటున్న మరుగుదొడ్ల కోసం లబ్దిదారులకు బిల్లులు చెల్లించాలంటే గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, విఒ(విలేజ్ ఆర్గనైజర్)సంతకాలు చెక్కులపై చేయవలసి ఉంటుం ది. ముగ్గురి సంతకాలు ఉంటేనే బ్యాంకుల ద్వారా బిల్లులు చెల్లించేందుకు ఆస్కారం ఉంటుంది. మరుగుదొడ్డి సగం వరకు నిర్మాణం అయితే రూ. 6 వేలు, పూర్తిగా నిర్మాణం చేపడితే రూ. 12 వేలు లబ్దిదారులకు చెల్లిస్తారు. కాని బ్యాంకులో చెక్కుల ద్వారా రూ.340000, రూ.80000, రూ. 200 000,రూ.300000, రూ.200000, రూ.100000 ఇలా మొత్తము రూ.10.20 లక్షలు డ్రా చేసారు. పెద్ద మొత్తంలో డ్రా చేయాలన్నా కాంట్రా క్టర్ పేరున చెల్లింపులు చేస్తారు. ఈ సందర్భంగా యంపిటిసి వై.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రతిష్టాత్మకంగా పనులు చేపట్టి అభివృద్ది చేయాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ఫలితం లేకపోతోందని అన్నారు. గ్రామంలో అవసరం లేని చోట పనులు చేపట్టి నిధులు డ్రా చేసారని ఆరోపించారు. గతంలో పలుమార్లు నిధులు దుర్వినియోగం జరిగాయని సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించు కోలేదని ఆందోళన వ్యక్తంచేశారు. గ్రామ సర్పంచ్ ఆర్. శ్రావన్ మాట్లాడుతూ ఇంతకు ముందున్న పంచాయతీ కార్యదర్శి కమ్రోద్దిన్ తన సంతకం, విఒ సంతకం పోర్జరి చేసి ఆయన కుటుంబ సభ్యుల పేరిట డ్రా చేసుకున్నాడని అన్నారు. నిధుల దుర్వినియోగం పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిపిఓకు, స్థానిక యంపిడిఓ లక్ష్మప్పకు, ఎస్ఐ అన్వేష్‌రెడ్డికి పిర్యాదు చేసారు. గ్రామ పంచాయతీలో జరిగిన దుర్వినియోగంపై విచారణ జరిపి జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక అందజేస్తామని యంపిడిఓ లక్ష్మ ప్ప వివరణ ఇచ్చారు.

చెక్కుల వారిగా డ్రా చేసిన వివరాలు

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**-బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు టి.జయేందర్‌గౌడ్**
**-మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట బిఎంఎస్ నాయకులు, కార్మికులు ధర్నా**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నా చేసిన బిఎంఎస్ కార్మికులు,పాల్గొన్న నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర కార్యవర్గసభ్యుడు టి.జయేందర్‌గౌడ్ విమర్శించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి జి.ధనంజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఎంఎస్ నాయకులు, కార్మికులు ధర్నా చేశారు. ప్రభుత్వాలు కార్మికులను ఆదుకోవాలని నినాదాలు చేస్తూ బిఎంఎస్ నాయకులు, కార్మికులు డిమాండ్ చేశారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో జిల్లా అద నపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని బిఎంఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగ జరిగిన ధర్నాలో బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గసభ్యు డు టి.జయేందర్‌గౌడ్ మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలన్నారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. జాతీయ కార్మిక విధానాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. కార్మికుల జీవన వేతన విధానాన్ని నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. కార్మికుల హక్కులను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిపిటిఎంఎస్ జాతీయ పబ్లిక్ సెక్టార్ కార్యదర్శిలు శ్రీధర్, జి.వెంగళరావు, జిల్లా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి జి.ధనంజయ్‌గౌడ్, పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు

**కొత్తూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

అకాల వర్షాలతో చేతికి అందిన పంట నేల రాలడంతో రైతులు తీవ్రంగా నష్టపో యారు. కొత్తూర్ మండలంలోని ఎస్‌బిపల్లిలో మంగళవారం సాయంత్రం ఈదు రు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో చేతికి అంది వచ్చిన పంటలు పూర్తిగా నేలరాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపో యారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ, సర్పం చ్ అంబటి ప్రభాకర్‌తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో రైతుల వ్యవసాయ పొలాలను సందర్శించారు. నష్టపోయిన పంటలను పరిశీలించి అధికారులతో అంచనా వేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అకాల వర్షాలు రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించాయన్నారు. మిర్చి, వరి, టమాటా, కీర లాంటి పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. పంట నష్టాలకు సంబంధించి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగు న్యాయం జరిగేలా కృషి చేస్తానని రైతులకు భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో షాద్‌నగర్ హార్టికల్చర్ అధికారి ఉషారాణి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, గ్రామ రైతు కోఆర్డినేటర్ అంబటి కృష్ణయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

పంటలను పరిశీలిస్తున్న జడ్పీటీసీ

## రాష్ట్ర విభజన హామీలు అమలుపర్చటంలో
# కేంద్ర ప్రభుత్వం విఫలం

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్‌యాదవ్**

మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేశ్‌యాదవ్

**శామీర్‌పేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

రాష్ట్ర విభజన హామీలు అమలు పర్చటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైం దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేశ్ విమర్శించారు. బుధవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఇంటింటికి పాద యాత్ర కార్యక్రమాన్ని ఆయన విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేశ్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగ విఫలమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగ ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ విభజన చట్టంలో పొందు పర్చిన బయ్యారం ఉక్కు కర్మాగారం, ఖాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ లాంటి అంశాలను ఒక్కటి కూడ అమలు చేయలే దని విమర్శించారు. విద్యారంగంలో జాతీయ ఒక్క జాతీయ ప్రాజెక్టు ఇవ్వ లేదని అన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించలేదని అన్నారు. ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టునైనా జాతీయ ప్రాజె క్టుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకే ఒక రోజు సర్వే చేసి దాదాపు 22లక్షలకు పైగా తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లులేని పేదలు ఉన్నారని చెప్పినప్పటికీ వారికి 9ఏళ్లు కావస్తున్నా ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేదని బాలమల్లేశ్ విమర్శించారు. ఈ నెల 29న జవహర్‌నగర్‌లో ఇంటింటికి సిపిఐ పాదయాత్ర కార్యక్రమం ముగిం పు సందర్భంగ సిపిఐ బహిరంగ సభ జరుగుతుందని బాలమల్లేశ్ పేర్కొ న్నారు. దీనికి రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనమనేని సాంబశివరావు పాల్గొం టున్నందున పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మూడుచింతలపల్లి మండలంలో జరిగిన సిపిఐ ఇంటింటికి కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, నియోజకవర్గ కార్యదర్శి టి.శంకర్, మూడుచింతలపల్లి మం డల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్, మండల సిపిఐ నాయకులు శ్రీశైలం యాదవ్, కొంపల్లి యాదగిరి, బి.వెంకటేశ్‌యాదవ్, నాగయ్య యాదవ్, ఎం.చంద్రయ్య, గ్యార చంద్రయ్య, గ్యార ఎల్లయ్య, మహిళా నాయకురాలు రాజేశ్వరి, కవిత, మహాలక్ష్మి, యువజన నాయకులు నాగరాజు, లక్ష్మణ్, నానీ, సాయిలు, స్వామిదాస్, రాజేశ్, స్వామి, నరేశ్, పాల్గొన్నారు.

**తెలంగాణలో విద్యాహక్కు చట్టం నిర్వీర్యం: మహేందర్ యాదవ్**

**యాచారం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యాపారమైపోతుందని టిడిపి సీనియర్ నాయకులు నక్క మహేందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. విద్యా హ క్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం కృషి చేస్తూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చేయాల్సిన అవసరం ఉందనే విషయాన్ని విస్మరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు లక్ష రూపాయలు ఫీజులు వసూలు చేయడం ఇదెక్కడి విడ్డూరమని ఆయన ప్రశ్నించారు. నర్సరీకి లక్షపైనే ఉండడం, ప్రైవేట్ పాఠశాలల మోజులో పడ్డ నిరుపేద, మధ్యత రగతి కుటుంబం పిల్లల తల్లిదండ్రులు సంపాదించిన సంపాదన మొత్తం పిల్లల చదువులకే కేటాయించడం చాలా దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో విద్య ఒక మాఫియాలా తయారైందన్నారు. ప్రైవేట్ పాఠశాలల, కళాశాల ల యాజమాన్యం ఆడింది ఆట పాడిందే పాట అన్న చందంగా ఉంద న్నారు. కొన్ని కళాశాలలు విద్యార్థులను ఫీజుల కోసం ఇబ్బందులకు గురి చేయడంతో వారు ప్రాణాలు తీసుకుంటున్న సంఘటనలను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ముదిరాజ్‌ల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

**-జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గం చేస్తున్న న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని వాటిని వెంటనే నెరవేర్చాలని జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు, బిజేపి రాష్ట్ర సీనియర్ నేత తల్లోజు ఆచారి కోరారు. ముదిరాజ్ మత్స్యకారులు ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందించాలని, ముదిరాజ్ మత్స్యకారులకు బిసి-డి నుండి బిసి-ఏ లోకి మార్చాలని, 52ఏళ్ళు నిండిన వారికి ఆసరా ఫించన్, చెరువులపై ఉన్న రకం పన్నులను ఎత్తివేత, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ముదిరాజ్ మత్స్యకారుల భవనాలు నిర్మించాలనే వారి డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ముదిరాజ్ తాలూకా మహాసభ నేపథ్యంలో ఆమన గల్లు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై డిజే సౌండ్‌లతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆచా రి మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యకారులు నాటి నుండి చేస్తున్న న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. మత్స్యకారుల ఆర్థికాభి వృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు ఎంతో అవసరమని ఆచారి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తా ల వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఎర్రవోలు యాదయ్య, మొక్తాల అంజ య్య, యాట నర్సింహ్మా, మొక్తాల చిన్న వెంకటయ్య, మాజీ వార్డు సభ్యుడు ఎర్రవోలు రాజు, ఎర్రవోలు మహేశ్, బాలకృష్ణ, శ్రీశైలం, కెకె శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో జరిగిన ముదిరాజ్‌ల ర్యాలీలో పాల్గొన్న ఆచారి

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల పంచాయతీ బాలాజీనగర్ కాలనీవాసి శ్రీనివాస్‌కు సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారె డ్డి బాధిత కుటుంబ సభ్యుడికి బుధవారం అందజేశారు. బాధితుడు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా వైద్యం కొరకు ఖర్చు కాగా సీఎం రిలిఫ్ ఫండ్ కింద 60 వేల రూపాయల చెక్కు మంజూరు కాగా బాధితుడి కుటుంబ సభ్యుడికి మంత్రి చేతుల మీదుగా అందజేసినట్లు ఆపార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంటు బైనగారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గ్యార రవి, గ్రామశాఖ అధ్యక్షుడు కుర్రి ఆనంద్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బీరం యాదగిరి, నాయకులు కోళ్ల యాదగిరి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## శ్రీసేవాలాల్ జగదాంబ మాత వార్షికోత్సవాలు

ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు

**కొత్తూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని గుడితాండ, రాగ్య తండాలలో జరిగిన శ్రీసేవాలాల్ దుర్గామాత వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈపూజా కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... శ్రీసేవలాల్ మహారాజ ఆశయాలు గిరిజనుల అభివృద్ధికి నాంది పలుకుతుందని, ఆయన ఆశయాలు ఎంత గొప్పవని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో గిరిజనులు నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో గిరిజనులు మరింత ఉన్న శిఖరాలకు ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిర్ర సాయిలు, బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్, చేగూర్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రావు, తండావాసులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీ నిరాహార దీక్షకు తరలిన నాయకులు

నిరుద్యోగ నిరహార దీక్షకు తరలివెళ్లిన షాద్‌నగర్ నాయకులు.

**షాద్‌నగర్, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త) :**

వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి షర్మిలమ్మ బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద టీ- సేవ్ ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ నిరహారదీక్షకు యువజన విభాగం అధ్యక్షుడు శీలం శ్రీను ఆధ్వర్యంలో షాద్‌నగర్ వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ... పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాలు లేక చాలా మంది నిరుద్యోగులు రోడ్డు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల తీవ్ర అన్యాయం చేస్తున్న కేసీఆర్‌ను నిలదీయడానికే వైఎస్ షర్మిలమ్మ ఈ నిరుద్యోగ నిరహార దీక్ష చేపట్టారని అన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేయడానికి ప్రతిపక్షాల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఈ నిరహార దీక్షకు తరలి వస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో వంశీరెడ్డి, ఫైజాన్ అలీ, శివ, సంతోష్, ప్రదీప్, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## పేదలను దోచి ధనవంతులకు పంచుతున్న మోడీ

### - సీపీఐ పానుగంటి పర్వతాలు

నిరుద్యోగ నిరహార దీక్షకు తరలివెళ్లిన షాద్‌నగర్ నాయకులు

**కొందుర్గు, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త) :**

పేదలను కొట్టి కార్పొరేట సంస్థలకు పంచిపెడుతున్న ప్రధాని నరేంద్రమోడీ గద్దె దిగాల్సిందేనని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు. బుధవారం కొందుర్గులో మోడీ హటావో దేశాన్ని బచావో ఇంటింటికి సీపీఐ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా చైతన్య యాత్ర రథాన్ని ప్రారంభించారు. ప్రధానిగా నరేంద్ర మోడీ వచ్చిన తర్వాతా పేదల ఆస్తులు తగ్గిపోయి ధన వంతుల ఆస్తులు పెరిగిపోతున్నాయని, భారతదేశంలో కార్పోరేట్ రాజ్యం నడుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బుద్దుల జంగయ్య, ఎం.శ్రీను, వెంకటేష్, ఎం.డి. షకీల్, గడ్డం జంగయ్య, మహ్మద్, ప్రమీల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మినీ ప్లీనరీ సక్సెస్‌పై హర్షం

బాణాసంచా కాల్చుతున్న జడ్పిటీసీ అనురాధపత్యనాయక్, బిఆర్ఎస్ నాయకులు (పాతచిత్రం)

**ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మినీ ప్లీనరీ విజయవంతమైందని జడ్పిటీసీ అనురాధపత్యనాయక్, మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్‌లు ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి వేల సంఖ్యలో ప్లీనరీకి పార్టీ ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరై పలు తీర్మానాలు చేశారని, ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను రెండవసారి ఎగురవేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆమనగల్లులో జరిగిన బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీని విజయవంతం చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరికీ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఏకధాటిగా జరిగిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నేతలు హాజరై పార్టీ భవిష్యత్తుపై పలు సలహాలు సూచనలు అందజేశారన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగి బిఆర్ఎస్‌పార్టీకి మరోసారి విజయం సాధించిపెడుతామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పార్టీ బలోపేతంగా ముందుకు సాగుతుందని తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి ధీటుగా మరే పార్టీ లేదని జడ్పిటీసీ అనురాధపత్యనాయక్, అర్జున్‌రావు, పత్యనాయక్‌లు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షానికి తడిసిన ధాన్యం.. ప్రభుత్వం ఆదుకోవాలి

**రాయపోల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షుడు మాదాసు వెంకట్‌గౌడ్ డిమాండ్ చేసాడు. రాయపోల్ మండలం లో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు నేలపాలు అయ్యాయి. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం పండించిన పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయాధికారులతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

# పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -ఫసల్‌బీమాయోజన అమలు చేయాలి
### -బిజెపి బృందం పంటల పరిశీలన

దెబ్బతిన్న వరిపొలాలను పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

వడగళ్లవానకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో అకాల వర్షానికి దెబ్బతిన్న వరిపొలాలను బుధవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఏఓ బాసిత్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పెద్ది మోహన్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి తదితరులు పరిశీలించారు. వడగళ్ల వానతో ఎదులాబాద్‌లో రైతులకు వందల ఎకరాలలో వరిపంట నష్టం జరిగిందని అధికారులు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం రైతుల కోసం ఫసల్‌భీమా యోజన పథకాన్ని ప్రవేశపెట్టగా రాష్ట్ర సర్కారు సక్రమంగా అమలు చేయకుండా రైతులను నష్టం చేసిందని విమర్శించారు. ఫసల్‌భీమాయోజన ఇక్కడ అమలైతే పంట నష్టపోయిన రైతులకు రూ.20 వేలు పరిహారం అంది ఉండేదని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే సీఎం కేసీఆర్, మంత్రులు రైతులకు పంటల భీమా కల్పించే ఫసల్‌భీమా యోజనను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సీడీపై విత్తనాలు, ఎరువులు ఇస్తుందని, పంట పెట్టుబడికి పీఎం కిసాన్‌సమ్మాన్‌నిధి అమలు చేస్తుందని, పంట భీమాకు ఫసల్‌యోజన కల్పిస్తుందన్నారు. మంత్రులు తమ నియోజకవర్గాలో వడగళ్ల వాన నష్ట పోయిన పంటపొలాలను చూసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ సురేశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు బేలె సురేశ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్లవానతో వందల ఎకరాల్లో వరిపంటకు నష్టం

ఎదులాబాద్‌లో వరిపంటను పరిశీలిస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి (పొలంలో వడగళ్లను చూపుతున్న రైతు రాజిరెడ్డి)

### -ఘట్‌కేసర్‌లో 6 సెం.మీ. వర్షపాతం నమోదు
### -కోతకొచ్చిన వరికి దెబ్బ..నష్టంపై ప్రాథమిక అంచనా

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

మంగళవారం రాత్రి కురిసిన వడగళ్లవానలతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్, మాదారం గ్రామాల్లోని వరిపొలాలు భారీవర్షానికి దెబ్బతినా ్నయి. ఈదురుగాలులతో కూడిన అకాల వడగళ్ల వాన రైతులను ముట్టేట ముంచింది. కోతకు వచ్చిన వందల ఎకరాల వరి పంట వడగళ్లతో గింజరాలి పోయి రైతులకు నష్టం జరిగింది. ఘట్‌కేసర్ మండలంలో 6 సెంటిమీటర్ల వర్షం పాతం నమోదు అయ్యింది. పంట చేతికొచ్చే దశలో కురిసిన అకాల వర్షంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎదులాబాద్‌లో వడగళ్ల భీభత్సం అధికంగా ఉండటంతో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. వ్యవసాయాధికారులు వరిపొలాలను పరిశీలించి నష్ట వివరాలను ప్రాథమికంగా అంచనా వేశారు. మండలంలో దాదాపు 500 ఎకరాలలో 20 శాతం వరకు వరి పంట వడగళ్లకు దెబ్బతిన్నదని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపడానికి సిద్దం చేశారు. 10 నుంచి 15 శాతం వరకు మరో రెండువేల ఎకరాల్లో వరిపంట నష్టపోయిందని భావిస్తున్నారు. మరోవైపు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు వరిధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ప్రారంభించగా పంటలు దెబ్బతినడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. బుధవారం ఎదులాబాద్‌లో దెబ్బతిన్న వరిపొలాలను మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎదులాబాద్‌లో రైతు బొంత రాజిరెడ్డికి సంబంధించి వరి పంటకు పెద్దఎత్తున నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు తీర్చాలి

సమ్మె సమావేశంలో మాట్లాడుతున్న కీసర డివిజన్ ఆర్టిజన్‌ల యూనియన్ కార్యదర్శి విజయ్‌కుమార్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కీసర డివిజన్ యూనియన్ అధ్యక్షులు అంజనేయులుగౌడ్, కార్యదర్శి విజయ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్, ఉద్యోగుల సమస్యల సాధన కై కార్మికులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ గట్టుమైసమ్మగుట్ట దేవాలయ ఆవరణలో బుధవారం జరిగిన సమావేశంలో కీసర డివిజన్ అధ్యక్షులు అంజనేయులుగౌడ్, కార్యదర్శి విజయ్‌కుమార్‌లు హాజరై మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేస్తూ ఎక్స్టింగ్ సర్వీస్‌రూల్స్ అమలు చేయాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల విద్య అర్హతను బట్టి కన్వెర్షన్ ఇవ్వాలని, రూరల్ పర్సనల్ పే బేసిక్‌లో కలుపుతూ 50 శాతం పిఆర్‌సీ అమలు చేయాలన్నారు. నూతనంగా నియమించిన ఉద్యోగులకు 35 శాతం పీఆర్‌సీ అమలు చేయాలని, జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్‌పిడిసిఎల్, ఎన్‌పిడిసిఎల్‌లో ఐడి నంబర్ కల్గిన కార్మికులందరిని ఆర్టిజన్‌గా గుర్తించాలని, ఎన్‌పిడిసిఎల్‌లో పనిచేస్తున్న అన్‌మెన్ కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించాలని, సమ్మె నోటీసులో ఇచ్చిన ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కీసర డివిజన్ పరిధిలోని కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేయడంతో కరెంట్ సమస్యలు పరిష్కరించడానికి ఇబ్బందులు రావడంతో అధికారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈసమావేశంలో దాదాపు వంద 65 మంది ఆర్టిజన్ కార్మికులు పాల్గొని డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు.

## ఉత్సాహంగా కొనతున్న కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడోయాత్ర

### -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలు..మంత్రి మల్లారెడ్డిపై విమర్శలు
### -4వ రోజు సాగిన జోడోయాత్ర

సాదత్‌ఆలీగూడలో పాదయాత్ర చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గ ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ తన పబ్బం గడుపుకుంటున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ విమర్శించారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామాలు సాదత్‌ఆలీగూ, మక్తాలో బుధవారం కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన హాథ్‌సేహాథ్ జోడో యాత్ర 4వ రోజు ఉత్సాహంగా నిర్వహించారు. వజ్రేశ్‌యాదవ్‌తో పాటు నియోజకవర్గంలోని పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని గ్రామాల్లో పాదయాత్ర చేశారు. వీధుల్లో డప్పుశబ్దాల మధ్య ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఏమి చేయకుండా పాలు, పూలు అమ్మి అభివృద్ధి చెందినట్లు గొప్పగా ఉపన్యాసాలు చెబుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ పతాకాలను గ్రామకమిటీల అధ్యక్షులు ఎగురవేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి సరిత వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరె రాజేశ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, పీర్జాదీగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్ అజయ్‌యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్, వార్డుసభ్యులు బోజిరెడ్డి, సుధాకర్, మాజీ వార్డు సభ్యులు పసులాది నర్సింగ్‌రావు, నాయకులు బండ్లగూడెం అనిల్‌కుమార్, శ్రీనివాస్, దావిద్‌రెడ్డి, మహేశ్, అంజనేయులుగౌడ్, భాస్కర్‌గౌడ్, భాస్కర్, స్వామి, యాదగిరి, శ్రీకాంత్‌యాదవ్, కృష్ణయాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి

**గజ్వేల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవా లని బిజెపి నేత ధరం గురువారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభు త్వం పంట నష్టపో యిన రైతులకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాల న్నారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలు చేస్తే రైతులకు భరోసా ఉండేదని, ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాలను కొద్దిరోజులు పక్కనబె ట్టి రైతు గోసను పట్టించు కోవాలని సూచించారు.

## వివాదాస్పద స్థలాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

### - హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు
(వార్తా స్పందన)

ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాదీనం చేసుకున్న అధికారులు

**తాండూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ నడిబొడ్డున ఆక్రమణకు గురై వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ భూమిని అధికారులు స్వాదీనం చేసుకున్నారు. బుధవారం వార్తా పత్రికలో వచ్చిన ప్రభుత్వ స్థలాలపై రాబంధుల కన్ను అనే కథనానికి స్పందించిన అధికారులు వివాదాస్పద స్థలం వద్దకు చేరుకొని ఆదీనంలోకి తీసుకొని ఈ స్థలం ప్రభుత్వ స్థలం అని బోర్డును ఏర్పాటు చేశారు. పట్టణంలోని నడి బోడ్డున రూ. కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని అధికార పార్టీకి చెందిన నేతలు అప్పనంగా నొక్కేయాలని ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై స్థానికులు, బిజేపీ నేతలు అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. దీంతో బుధవారం పత్రికలో వచ్చిన కథనానికి తాండూరు మండల తహసిల్దార్ చిన్నప్పలనాయుడు సిబ్బందితో కలిసి వివాదాస్పద స్థలం వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం ప్రభుత్వ స్థలంగా బోర్డును ఏర్పాటు చేశారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలంపై అధికారులు వెంటనే స్పందించి ఆదీనంలోకి తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** పంట నష్టపోయిన రైతులను ప్రభు త్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి నియోజకవర్గ నాయ కులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణం లోని ఆరెపల్లిలో బిజెపి నేతల ఆధ్వర్యంలో ఆయన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పొలాల వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆరెపల్లిలో వరి, మొక్కజొన్న పంటలు నేలరాలి మట్టిపాలయ్యాయని తద్వార రైతులు ఎకరాకు రూ.15 వేల నుంచి రూ. 20 వేల వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతీ రైతుకు ప్రభుత్వం పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి నెలగడు స్తున్నా ఏ ఒక్కరికీ పరిహారం చెల్లించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, జిల్లా కోశాధికారి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, మ్యాదర బోయిన వేణుయాదవ్, నాయకులు సమ్మయ్య, రవి, రాంప్రసాద్, ఆకోజు అరుణ్, నాగార్జున్, పాల్గొన్నారు.

## వడగళ్లవానతో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** పాత పంట రుణాలను మాఫీ చేసి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని దుబ్బాక ఎమ్మె ల్యే రఘునందన్‌రావు అన్నారు. వడగళ్ల వాన తో నష్టపోయిన వరి పంటను ఆయన బుధవారం మండలకేంద్రంతో పాటు కొండాపూర్, అందె, మల్లుపల్లిగ్రామాల్లో అధికా రులు, పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెం టనే అదుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేల పరిహారం అందించాలన్నారు. అయన వెంట దేవరాజు, మల్లేశం, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,సదానందంరెడ్డి ఉన్నారు. అనంతరం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన పాలమాకుల రాహుల్ కుటుంబీకులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అందె గ్రామంలో కూలిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## పాఠ్యపుస్తకాలు సరఫరా చేసేందుకు కసరత్తు

శామీర్‌పేట ఏప్రిల్26,ప్రభాతవార్త : అన్ని రకాల పేపర్లు,స్టేషనరీ వస్తువుల వ్యాపారంలో అగ్రగామి సంస్థ అయిన ఐఎఫ్ఎల్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్,కెన్యా కంపెనీ ఫ్రెరీనా హోల్డిం గ్ లిమిటెడ్ నుంచి ఎగుమతి ఆర్డర్లు పొందింది.కెన్యాలోని పాఠశాలలకు రాత పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు,బాండ్‌పేపర్లు,కాపీ పేపర్లను సరఫరా చేసేందుకు ఈ ఆర్డర్ వచ్చింది. ఆర్డర్ మొత్తం ఎఫ్ఓబి విలువ సుమారు రూ.67 కోట్లు ఉంటుందని విదేశీ భాగస్వామితో కంపెనీ తగిన కసరత్తును పూర్తి చేసింది.ఎగుమతులు 2023 జూన్ నుంచి మొదలై మార్చి 2024 నాటికి పూర్తి చేయాల్సి ఉంటుందని వెల్లడించింది.

## మల్లిఖార్జునస్వామి దేవాలయానికి ఐక్యత విరాళం అందజేత

విరాళం అందజేసిన వరప్రసాద్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

**ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణ సమీపంలోని శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ బుధవారం విరాళం అందజేసింది. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దేవాలయాభివృద్ధికి తోడ్పాటునందిస్తానని హామి ఇచ్చి గతంలో 5లక్షలు విరాళం ప్రకటించారు. అందులో భాగంగానే బుధవారం ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి మొదటి విడత క్రింద రూ. 2లక్షలను దేవాలయ ఆవరణలో యాదవ సంఘం ప్రతినిధుల సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా సంఘం తరపున వరప్రసాద్‌రెడ్డిని శాలువాతో సత్కరించి సన్మానించారు.కార్య క్రమంలో బైకని శ్రీశైలంయాదవ్, ముక్కెరి కృష్ణయ్య యాదవ్, జనిగల గిరియాదవ్, ముక్కెరి ప్రవీణ్, బైకని అశోక్, వెంకటేశ్, తోట శ్రీను, ముక్కెరి వెంకటేష్, సముద్రాల వెంకటేశ్, టిల్లుయాదవ్, నర్సింహ్మా, జంగయ్య, ముక్కెరి వెంకటయ్య ఉన్నారు.

## ఈటలకు ముదిరాజ్‌ల సన్మానం

ఆమనగల్లులో ఈటలను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య

**ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలో బుధవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ నాయకుడు ఈటల రాజేందర్‌కు ఆమనగల్లు ముదిరాజ్ సంఘం ఘన స్వాగతం పలికింది. కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన ముదిరాజ్ తాలూకా మహాసభలో పాల్గొనేందుకు ఈటల ఆమనగల్లు మీదుగా బయలుదేరి వెళుతుండగా ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో స్వాగతం పలికారు. ఈటల రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముదిరాజ్ సంఘం నేతలు చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేశారు. జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య, మండల సంఘం అధ్యక్షుడు ఎర్రవోలు యాదయ్యల ఆధ్వర్యంలో ఈటలను శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో మొక్తాల అంజయ్య, యాట నర్సింహ్మా, మొక్తాల చిన్న వెంకటయ్య, మాజీ వార్డు సభ్యుడు ఎర్రవోలు రాజు, ఎర్రవోలు మహేశ్, బాలకృష్ణ, శ్రీశైలం, కెకె శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత శక్తి ప్రోగ్రామ్ బహిరంగసభ పోస్టర్ ఆవిష్కరణ

### -30న సరూర్‌నగర్‌లో బహిరంగసభ

శామీర్‌పేట మండల కేంద్రంలో దళిత శక్తి ప్రోగ్రామ్ (డిఎస్‌పి) బహిరంగసభ పోస్టర్ ఆవిష్కరణ జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

దళిత శక్తి ప్రోగ్రామ్ (డిఎస్‌పి) ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన నగరంలోని ఎల్‌బినగర్ సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభ పోస్టర్‌ను శామీర్‌పేట మండల దళిత్ శక్తి ప్రోగ్రామ్ కమిటీ నాయకులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. బుధవారం శామీర్‌పేట మండల కేంద్రం

## చెన్నారం గ్రామంలో సామాజిక తనిఖీ

**తలకొండపల్లి ఏప్రిల్26,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీలో సామాజిక తనిఖి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్ వరలక్ష్మి,వార్డు మెంబర్స్ జ్యోతి సునీత పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్,డిఆర్పి శ్రీనివాస్,టిఏ తాన్నయ్య ఫీల్డ్ అసిస్టెంట్ చిన్నారెడ్డి,గ్రామ ప్రజలు మహిళలు ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

రైతుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్26,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడి నిరుపేద కుటుంబానికి చెందిన రైతు నీరడి స్వామి కి చెందిన రెండు ఆవులు చనిపోయాయి.దీంతో సుమారు రూ.2లక్షల వరకు నష్ట జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ రైతును పరామర్శించి మనోధైర్యం చెప్పారు.3వేల రూపాయలను అందజేశారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...ప్రభుత్వం ద్వారా అన్ని విధాల నష్టపరిహారాన్ని వచ్చేలా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో**

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో రాత్రి పడ్డ వర్షానికి పిడుగు పడి రైతు నీరడి స్వామి రెండు ఆవులు చనిపోవడంతో ఉప సర్పంచ్ అజీజ్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25వేల రూపాయలను రైతు కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి,వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి మల్లికేడి అంబాజీ,ఉప సర్పంచ్ ఖానాపూర్ ఎంపిటిసి గణేష్ గుప్తా,దుడ్డు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడన

**శంషాబాద్ ఏప్రిల్ 26,ప్రభాతవార్త :**

శంషాబాద్ మున్సిపల్ పరిధిలో హైదరాబాద్ -బెంగళూరు జాతీయ రహదారి పక్కన అన్నపూర్ణ టెంపుల్ సమీపంలో ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దు రెడ్డి ఏర్పాటు చేసిన మజ్జిగ మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం ప్రారంభించారు.తన పుట్టినరోజు దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహానినన తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఇలాంటి మంచి పనులను చేసేవారిని తప్పకుండా అభినందించాలని ఆయన సూచించారు.ఎండలు మండుతున్న వేళ ప్రయాణికుల కోసం చల్లని మజ్జిగ మినరల్ వాటర్ ఏర్పాటు చేయడం వల్ల వారి ఆశీస్సులు లభిస్తాయని అన్నారు.వ్యాపార వేత్త సిద్దు రెడ్డి మాట్లాడుతూ... అందరి వాడుగా పేరుగాంచిన ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు ఏదైనా మంచి పని చేయాలని దృక్పథంతో దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందరూ మన స్ఫూర్తిగా సహకరిస్తే ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేయాలని సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్,ప్రముఖ సీని నటుడు ఇంద్రసేన నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూదల వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా,డిసిసిబి డైరెక్టర్ సతీష్ ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి ,కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్,కుమార్, స్థానిక నాయకులు తోకల మురళి యాదవ్,రఫీ,యుద్దీన్ ఖాదిరి,చేవెళ్ల ప్రసాద్,వెంకట్ రెడ్డి,పవన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కాపాడడమే ఉప్పల ట్రస్ట్ లక్ష్యం

పేర్లు నమోదు చేస్తున్న ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్

**తలకొండపల్లి ఏప్రిల్26,ప్రభాతవార్త :**

పేదల ఆరోగ్యం కాపాడడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.గ్రామంలో ప్రజలకు కామినేని హాస్పిటల్ డాక్టర్లచే 191 మందికి షుగర్,బిపి టెస్టులు చేసి వాళ్లకు కావాల్సిన ఉచిత మందులను అందజేశారు.జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవల పట్ల గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, రఘురాములు,నాయకులు రేణురెడ్డి,ఉప సర్పంచ్ ముక్తాల రవి,వెంకటయ్య,అశోక్ గౌడ్,శేఖర్,ఎం.వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి వీధి నాటానికి విరాళం

**తలకొండపల్లి ఏప్రిల్26,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వీధి నాటకం సందర్భంగా కళాకారుల కోరిక మేరకు తనవంతు సహాయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 10వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఫౌండేషన్ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**తలకొండపల్లి ఏప్రిల్26,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్,తలకొండపల్లి,పడకల్ గ్రామాలలో రాత్రి కురిసిన భారీ వర్షానికి మరియు ఈదురు గాలులకు మొక్కజోన్న,వరి,పంటలు నష్టం జరిగింది.దీంతో బుధవారం వ్యవసాయ అధికారి రాజు,వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేడయం జరిగింది.మొక్క జోన్న పంట సుమారుగా ప్రాథమిక అంచనా ప్రకారం 20 మొక్కజోన్న ఎకరాలు,వరి 7 ఎకరాలు నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు.

పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

# నందిగామలో ఎదురులేని శక్తిగా బిఆర్ఎస్ ముందుకు

## -అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న వైనం

**నందిగామ ఏప్రిల్ 26,ప్రభాతవార్త :**

సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత సిఎం కెసిఆర్‌కు నమ్మిన బంటు అయిన ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌ను మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ కొట్టి మంత్రి పదవి కట్టబెట్టే పనిలో బిఆర్ఎస్ నేతలు వ్యూహ ప్రతివ్యూహాలను పనుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న నందిగామ మండల కేంద్రంతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలను తమవైపు తిప్పుకోవడంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు సఫలీకృతులైయ్యారు.మొన్న జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు సభను కనివిని ఎరగని రీతిలో సక్సెస్ చేశారనడంలో ఎమాత్రం సందేహం లేదు.మంగళవారం షాద్‌నగర్‌లో జరిగిన ప్లీనరీ సమావేశానికి కార్యకర్తలను తరలించడంలో విజయం సాధించారు. నందిగామ అంబేద్కర్ చౌరాస్తా నుండి బిఆర్ఎస్ కార్యకర్తలతో షాద్‌నగర్ వరకు భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.జహాహో అంజన్న..కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కోనసాగించడంతో అపూర్వ స్పందన లభించింది.సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ,తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభి

నందిగామ నుండి ప్లీనరీకి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో వెళ్తున్న సర్పంచ్ వెంకట్ రెడ్డి

వృద్ధి పనులను చూసి అన్ని వర్గాల ప్రజలు గులాభీ నీడన చెరుతుండడంతో మండల కేంద్రంతో పాటు మండలంలో గులాభీ గుబాలిస్తునే ఉంది.మంచికి మారుపెరైన అందరిని ఆప్యాయతతో పలకరించే అంజయ్య యాదవ్ అదృష్ట జాతకుడని,వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని జనం బలంగా చెపుకుంటున్నారు.

# హమీదుల్లా నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

**శంషాబాద్ ఏప్రిల్26,ప్రభాతవార్త :**

శంషాబాద్ మండలంలోని హమీదుల్లా నగర్ గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. స్థానిక సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ఇల్లు రాని వారు అసంతృప్తి చెందవద్దని త్వరలోనే మరిన్ని ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడతామని తెలిపారు.అర్హులైన అందరికి డబుల్ బెడ్ రూమ్ అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రకాష్ గౌడ్ తెలిపారు.లబ్ధిదారుల పేర్లను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని మిగతా వారికి కూడా తప్పకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్ ,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూదల వెంకటేష్ గౌడ్,ఆర్ఐ సంజీవ,సునీత,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్, ఉప సర్పంచ్ మాధవి యాదగిరి,పంచాయతీ సభ్యులు సురేందర్,కలీముద్దీన్ పరమేష్,మాధవి యాదగిరి,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్ గౌడ్,పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట : జడ్పీటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్,ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

గొల్ల కురుమ సంఘాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రావిచేడ్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ మల్లికార్జున గొరైల పెంపకందార్ల సంఘం ఆధ్వర్యంలో గొల్ల కురుమలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి పాల్గొని గొల్ల కురుమలకు ప్రభుత్వం నుంచి లభించే సబ్సిడిపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గొల్ల కురుమలకు గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని సూచించారు. కెసిఆర్ ప్రభుత్వం యాదవ సంఘాల కోసం అహర్నిశలు పని చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యాదవులను గుర్తించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సబ్సిడిపై గొల్ల కురుమలకు గొర్లను పంపిణీ చేస్తుందని రాష్ట్రంలోని చివరి అర్హుడి వరకు ఈ పథకం చేరేలా చూడాల్సిన బాధ్యత నాయకులపై ఉందని సూచించారు. బడుగు, బలహీన వర్గాల కోసం కష్టపడుతున్న ప్రభుత్వాన్ని మనం ఎప్పటికి మర్చిపోకూడదని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్, ఎంపిటిసి సభ్యులు

మాట్లాడుతున్న జడ్పీటిసి దశరథ్ నాయక్

బొప్పిడి గోపాల్, రైతుసమితి అధ్యక్షులు బాలకృష్ణ, డా. భానునాయక్, జంగయ్య, ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు మల్లేష్, పవన్, గొల్ల కురుమ సంఘం అధ్యక్షుడు బీరప్ప, గ్రామ కమిటి అధ్యక్షుడు రమేష్, నాయకులు లింగం, జమీర్‌భాయ్, సాయి, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె వినతిని అందజేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 26,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు బుదవారం ఎంపిపి యాదమ్మకు సమ్మె వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమను రెగ్యులరేషన్ చేయడంలో ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం వల్లన ఈ నెల 28నుండి నిరవదిక సమ్మెకు వెల్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు రాజు, మల్లేష్, ఉన్నారు.

## సిపిఆర్ పద్ధతితో ప్రాణాలు కాపాడవచ్చు

సీపిఆర్ పద్ధతిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అమృతాజోసప్

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 26,(ప్రభాతవార్త):**

ఎవరైన హార్టఎటాక్‌తో పడిపోతే సిపిఆర్ పద్ధతితో వారి ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్ అమృతాజోసప్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి యాదమ్మ అధ్యక్షతన సిపిఆర్ పద్ధతిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమృతాజోసప్ సిపిఆర్ పద్ధతిపై అవగాహన కల్పించారు. గుండె ఆడిపోతే చేయాల్సిన చికిత్స గురించి క్లుప్తంగ వివరించారు. చాతిపై నొక్కడం, నోట్లో నోరు పెట్టి శ్వాస అందించడం ఎలాగనే విషయాలను తెలిపారు. వీలైనంత త్వరగ ధవాఖానాలకు తరించి వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్‌బాబు, తహసీల్దారు విజయ్‌కుమార్‌పాల్, ఏపిఎం రామస్వామి, తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ తెలిపారు. కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్య, విద్యా స్థాండింగ్ కమిటీ మెంబర్ జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ, సర్పంచ్ వడ్డే తులసమ్మబాలయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... కంటి వెలుగు నిరుపేదలకు వెలుగు అని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు ద్వారా ఎంతో మంది నిరుపేదల జీవితాలలో వెలుగులు వస్తాయన్నారు. యువత గ్రామంలోని ప్రతి ఒక్కరికి సమాచారం అందించి చికిత్స అందించాలన్నారు. ఈకార్యక్రమంలో వడ్డె బాలయ్య, ఎర్రోళ్ల జంగయ్య, పంచాయతీ కార్యదర్శి గౌస్ పాషా, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు, యువకులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

## చిరువ్యాపారులకు గోడుగులు పంపిణీ

**మొయినాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని రోడు ప్రక్కల, ఆలయాలవద్ద, చౌరస్తాలవద్ద, మండుటెండల్లో నిత్యం చిరువ్యాపారం చేసుకోని పోట్టపోసుకుంటు జీవనం సాగిస్తున్న చిరువ్యాపారులను చూసి మానవత్వం చాటుకున్న చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి తన పౌండేషన్ ద్వారా మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ దేవాలయం ప్రాంగణంలో నిత్యం చిరు వ్యాపారులు చేస్తు జీవనం సాగిస్తున్న వారికి సర్పంచ్ ఆండ్రూస్, జేవంత్‌ల ఆధ్వర్యంలో గోడుగులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెన్నయ్యాదవ్, భిక్షపతి గౌడ్, రాంచెందర్, నరసింహగౌడ్ పాల్గోన్నారు,

చిరువ్యాపారులకు గోడుగులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, చిల్కూర్ సర్పంచ్ స్వరూపా ఆండ్రూస్

## యాచారం మండలంలో బయోగ్యాస్ యూనిట్ల పంపిణీ

అయ్యవారిగూడెంలో బయోగ్యాస్ యూనిట్‌ను మంజూరు చేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

**యాచారం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

భారతీయ ఆగ్రో ఇండస్ట్రియల్ ఫౌండేషన్(బైఫ్) వారు చేపట్టిన రీజెనరేటివ్, రీజిలెన్స్ ప్రాజెక్టు ద్వారా మండలంలోని 9 గ్రామాల్లో వాతావరణంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించాలనే ఉద్దేశ్యంతో నూతన విధానంతో తయారు చేసిన ఇంటిగ్రేట్ రెన్యువబుల్ ఎనర్జీ అండ్ సస్టెయినబుల్ అగ్రికల్చర్స్ విధానంగా బయోగ్యాస్‌గా పిలవబడిన యూనిట్‌లను రైతులకు అందించినట్లు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి. సతీష్‌కుమార్ తెలిపారు. కుటుంబంలో 3-4 కంటే ఎక్కువ పశువులు ఉన్న వారిని ఎంపిక చేసిన వారికి రూ. 50 వేలు విలువ చేసే బయో గ్యాస్ యూనిట్లను అందజేయనున్నట్లు తెలిపారు. దీని వల్ల ఎల్‌పిజి వాడకం తగ్గుతుందని, ఇది పూర్తిగా పశువుల పేడతో తయారయ్యే గ్యాస్ అన్నారు. ఈ సందర్భంగా బయో గ్యాస్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రాజెక్టులో భాగంగా బుధవారం మండలంలోని అయ్యవారిగూడెం గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లలో బయో గ్యాస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగా లచ్చిరాం, ఉపసర్పంచ్ మహేందర్ యాదవ్, వార్డు సభ్యులు, సీనియర్ ప్రోగ్రాం ఆపరేటర్లు అనూషమ్మ, ముత్యంరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంగళపల్లిలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న యాదవ సమాజం

**ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొరైల పంపిణి కార్యక్రమానికి త్వరలోనే చేపట్టేందుకు చర్యలు ప్రారంభించిందని మండల వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి తెలిపారు. యాదవ సమాజం ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలోనే మొట్టమొదటిసారి గొరైల పంపిణి పథకాన్ని ప్రారంభించారని ఆయన వివరించారు. మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో బుధవారం మండల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్యాధికారి విజయ్‌కుమార్ అధ్యక్షతన గొరైల పంపిణి రెండవ విడతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, సర్పంచు నర్సింహ్మారెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత క్రింద ఇచ్చిన గొరైల పంపిణి కార్యక్రమం సత్ఫలితాలనిచ్చిందన్నారు. మంగళపల్లి గ్రామంలో మొదటి విడతలో 8మంది లబ్ధిపొందారని రెండవ విడత కోసం దాదాపు 56 మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఈ పథకంలో 75శాతం సబ్సిడీతో గొరైలను అందజేస్తారని, వీటి పెంపకం, గొరైల సంఖ్య పెరుగుదలతో యాదవులు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం గొరైల పంపిణి కార్యక్రమాన్ని హర్షిస్తూ యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి సమక్షంలో యాదవులు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వెళ్ళబుచ్చారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు గ్రామ అధ్యక్షులు వెంకటేశ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## తలకొండపల్లి మండలంలో కొనసాగుతున్న విఓఎల సమ్మే

**తలకొండపల్లి ఏప్రిల్26,ప్రభాతవార్త :** గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఎల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విఓఎలు డిమాండ్ చేశారు. ఎంపిడిఓ కార్యాలయం ముందు గత 10 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు పలువురు సంఘీబావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఓఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గుమ్మడి కుర్మయ్య వివోఎలు పోలే నరసింహా,కల్పన,శశికళ,అంజలి,జ్యోత్స్న అరుణ,పంకురి నరసింహా ,కృష్ణారెడ్డి,నరసింహా చారి,మీసాల నరసింహా,హరి, శ్రీవాణి,అనిత,మానస,యాదమ్మ,రాణి,తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఆవులు మృతి

పడిగు పాటుకు మృతి చెందిన ఆవులు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 26,(ప్రభాతవార్త):**

ఆకాల వర్షంలో పడిన పిడుగు పాటుకు జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన చాకలి శ్రీను ఎప్పటిలాగె తన పొలం వద్ద పశువులను కట్టెశాడు. మంగళవారం రాత్రి కురిసి అకాల వర్షం కారణంగ పిడుగు పడింది. దీంతో శ్రీనుకు చెందిన రెండు ఆవులు అక్కడిక్కడే మృతి చెందాయి. అవుల విలుత దాదాపు లక్షా యాభైలు ఉంటుందని బాదితులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆమను ఆదుకోవాలని కోరారు. 10వేల ఆర్థిక సహాయం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో పిడుగు పాటుకు రెండు ఆవులు మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ బాదితునికి రూ.10వేల ఆర్థిక సహాయం చేయనున్నట్లు ప్రకటించారు. రెండు ఆవులను కోల్పోయిన చాకలి శ్రీనును ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. సంఘటన స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తదితరులు సందర్శించారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు అద్భుతం

ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**కడ్తాల్,ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

కల్వకుర్తి నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి మినీ ప్లీనరీ సమావేశం మంగళవారం ఆమన్‌గల్ పట్టణ కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. మినీ ప్లీనరీలో పలు తీర్మాణాలు పలువురు నియోజకవర్గ నాయకులు ప్రవేశపెట్టగా అట్టి తీర్మాణాలను బలపరిచి సభ ముక్తకంఠంతో ఆమోదించాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతి ద్వారా సాధించిన అద్భుత విజయాల గురించి ప్రస్తావిస్తూ పల్లె ప్రగతి లాంటి గొప్ప కార్యక్రమాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టినందున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ధన్యవాద తీర్మాణాన్ని ప్రవేశపెట్టిన సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవేశపెట్టిన ధన్యవాద తీర్మాణాన్ని సభ కరతాల ధ్వనులతో బలపరుస్తూ ఆమోదించడం జరిగింది. అద్భుతమైన పల్లెప్రగతి అంశంపై ముఖ్యమంత్రికి ధన్యవాద తీర్మాణాన్ని ప్రవేశపెట్టే అవకాశం కల్పించి, మినీ ప్లీనరీ సమావేశాన్ని నిరంతరం పర్యవేక్షించి దిగ్విజయం చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపికను కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాడ్గుల్ భారసా మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, సర్పంచ్ దార్ల కుమార్, మహేష్, రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ

**షాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం షాబాద్

## సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

**-పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**

**-బురెడ్డిపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**చౌడాపూర్ ఏప్రిల్26,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తెస్తాయని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదీముబారాక్ చెక్కులను 15మంది లబ్ధిదారులకు అందించారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మి,రైతుబంధు,దళితబంధు,రైతు బీమా లాంటి ఎన్నో పథకాలను నేరుగా అర్హత ఉన్న లబ్ధిదారుల కు ప్రభుత్వం నుంచి అందజేస్తున్నామన్నారు.ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని మళ్లీ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.అనంతరం చౌడపూ ర్ గ్రామపంచాయతీ ,బురెడ్డిపల్లిలో బుడగ జంగాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొని,అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,సర్పంచ్ రంగారెడ్డి, తహసీ ల్దార్ అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, నాయ కులు వెంకట్,అశోక్,మఠం రాజశేఖర్,కరుణాకర్,శ్రీకాంత్ రెడ్డి, జుబేర్,అశోక్,శివ కుమార్,పార్టీ శ్రేణులు,బుడగజంగాల సభ్య లు పాల్గొన్నారు.

### వీధి నాటకాలను ప్రోత్సహించాలి : మహిపాల్‌రెడ్డి

జనగాంలో కళాకారులను సన్మానిస్తున్న పి.మహిపాల్‌రెడ్డి

**పెద్దేముల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కనుమరుగవుతున్న నేటి తరుణంలో వీధి నాటకాలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైన ఉందని బిఆర్ఎస్ యువనాయకుడు రుద్రారం పి.మహి పాల్‌రెడ్డి అన్నారు. ఇటివల పెద్దేముల్ మండలం జనగాం గ్రామంలో ప్రదర్శించిన నల్లపోచమ్మ ఆట కళాకారులను శాలు వాలతో సన్మానించి కొమురవెల్లి మల్లన్న, శ్రీశైల మల్లన్న స్వామి చిత్రపటాలను వారికి అందజేసారు. ఈ సందర్భంగా పి.మహి పాల్‌రెడ్డి మాట్లాడుతూ వీధి నాటకాల వల్ల గ్రామాలలో స్నేహ సంబంధాలతో పాటు భక్తిభావన పెంపొందేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వీధి నాటకాలు ప్రదర్శించడం వల్ల గ్రా మాలలో దేవతలు నడయాడి సకల శుభాలు చేకూరుతాయని గ్రామస్థులు విశ్వసిస్తారని అన్నారు. కళాకారులను ప్రోత్సహిస్తు వారిని పి.మహిపాల్‌రెడ్డి సన్మానించడం అభినందనీయమని జనగాం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు యం.ముకుంద్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంబాపూర్ యంపిటిసి యాలటి శ్రీని వాస్, మాజీ సర్పంచ్‌లు బి.నారాయణ, పి.ప్రకాశం, వార్డు మెంబర్ మోహిద్, యూత్ అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, యువ నాయకులు నర్సింహ, దత్తు, అశోక్, రాము పాల్గొన్నారు.

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక**

మాట్లాడుతున్న సిడిపిఓ రేణుక

**పెద్దేముల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు విధుల్లో నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక హెచ్చరించారు. బుధవారం పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్, తింసాన్‌పల్లి, నాగులపల్లి గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలను సిడిపిఓ సందర్శించి రికార్డులను పరిశీలించారు. పిల్లలకు అందజేసిన వర్క్‌బుక్‌లను ఉపయోగిస్తున్నారా లేదా అని ఆరాతీశారు. ఈ సందర్భంగా సిడిపిఓ రేణుక మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లు సమయపాల న పాటించి పిల్లలకు నాణ్యమైన విద్యా భోదనలు అందించాలని అన్నారు. మెను ప్రకారం వారికి భోజనం అందజేయాలని సూ చించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాణి, ఆయా అం గన్‌వాడి సెంటర్ల టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

### పిడుగుపాటుకు ఎద్దు..విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**చౌడాపూర్ ఏప్రిల్26,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళ వారం రాత్రి ఉరుములు,మెరుపులతో భారీ వర్షం కురిసింది. చౌడాపూర్ గ్రామానికి చెందిన రైతు మందువద కృష్ణయ్య యొ క్క ఎద్దు మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందింది. ఎద్దు విలువ 45వేల రూపాయలు ఉంటుందని నష్ట పరిహారం అందించాలని అధికారులను కోరారు.మండల పరిధిలోని వీరాపు రం గ్రామపంచాయతీ పందివరంపల్లికి చెందిన రైతు అనంత య్య తెలిపిన వివరణ ప్రకారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి,తెగిపడిన కరెంట్ వైర్లకు గేదె తగిలి మృతి చెందిందని నష్టపరిహారం అందించాలని కోరారు.

### కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకూడదు

**షాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాల ని ముద్దెంగూడ సర్పంచ్ కుర్వ జయమ్మ, ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ముద్దెం గూడ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సర్వేంద్రీయానాం నయ నం ప్రధానం అని, శరీర అవయవాలల్లో అన్నింటికన్న కీలకమై నవి, ముఖ్యమైనవి కళ్లు అని తెలిపారు. కంటికి వచ్చు జబ్బుల ను ఎప్పుడు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరి జీవితం లో వెలుగులు నింపేది చూపు ఒక్కటేనన్నారు. ఈకార్య క్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## మొబైల్ ఫోన్‌లు బాధితులకు అప్పగింత : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 6 సెల్‌ఫోన్‌లను సిఈఐఆర్ పొర్టల్ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేసి వాటిని పట్టుకొని బాధితులకు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇల్లా ఉన్నాయి...దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామస్థులు అయిన బందయ్య, ప్రవీణ్ రెడ్డి,రమేష్,మహేష్ కుమార్,గోవర్ధన్,రమేష్‌లు వివిధ కారణాలతో తమ సెల్‌ఫోన్‌లను పొగోట్టుకున్నారు.వారు పొగొట్టుకున్నారు.దీంతో దొమ పోలీస్ స్టేషన్ లో ఫీర్యాదు చేయగా అక్కడ ఎస్ఐ విశ్వజన్ సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి అప్‌లోడ్ చేసి జిల్లా ఐటి కోర్ టీమ్ అధికారులను సంప్రదించి వారి సహాయంతో తక్కువ సమయంలో బాధితులు పొగొట్టుకున్న 6 మొబైల్ ఫోన్‌లను గుర్తించి స్వాదీ నం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ...ప్రజలు ఎవరైన తమ సెల్ ఫోన్ దొంగలించబడిన లేదా పొగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ వెబ్ సైట్‌లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని అలా చేసినట్లయితే త్వర గా వారి మొబైల్స్‌ను పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

**హర్షం వ్యక్తం చేసిన బాధితులు**

రెండు నెలల క్రింద శివరాత్రి రోజున సెల్‌ఫోన్ పొగొట్టుకోవడం జరిగిందని ఈ విష యమై పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దొమ పోలీస్ అధికారులు నా సెల్ ఫోన్ ఆచూకీ కనుగొని ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింద.ఇ నా సెల్ ఫోన్ మళ్లీ నాకు దొరకడం చాలా సంతోషంగా ఉందని మళ్లీ దొరుకుతుందని అని ఊహిం

బాధితులకు సెల్‌ఫోన్‌లను అందజేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

చలేదని ఫోన్ ఆచూకి కనుగొని ఇచ్చిన జిల్లా ఎస్పీ,మరియు జిల్లా పోలీస్ అధికా రులు కృతజ్ఞతలు తెలిపారు.

**-బాధితుడు రమేష్**

సంవత్సరం క్రితం పరిగి నుండి దొమ వెళ్తూ దారి మధ్యలో దొమ పోలీస్ స్టేషన్ పరిధిలో నా సెల్ ఫోన్ పోగొట్టుకోగా ఇటీవల పోలీస్ అధికారులు కొత్తగా రూపొం దించిన సిఈఐఆర్ వెబ్ సైట్ గురించి అవగాహన కల్పించగా ఇటీవల దొమ పోలీస్ స్టేషన్‌లో ఫీర్యాదు చేయగా దోమ పోలీస్ అధికారులు నా సెల్ ఫోన్ మళ్లీ నాకు దొరకడం చాలా ఆనందంగా ఉంది ఈ సెల్ ఫోన్ ఆచూకీ కనుగొని నాకు ఇచ్చిన జిల్లా ఎస్పీ దొమ ఎస్ఐకి మరియు ఇతర అధికారులు నా కృతజ్ఞతలు అని తెలిపారు.

**- బాధితుడు ప్రవీణ్ రెడ్డి**

## విఓఏల సమస్యలు పరిష్కరించాలి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్**

చేవెళ్ల మండల కేంద్రంలో రోడ్డు ఊడ్చుతున్న విఓఏలు

**చేవెళ్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

విఓఏల సమస్యలను పరిష్కరించి విఓఏలను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ అన్నారు. బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలో విఓఏలు గత నెల 17వ తేది నుండి సమ్మే చేస్తున్న పట్టించుకోకపో వడంతో రోడ్లను ఊడ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా గ్రామాలల్లో మహిళలు అభ్యున్న తికి మహిళా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికివారికి అవగాహన కల్పిస్తూ, వారికి లోన్ ఇప్పించి తిగిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా విఓఏలు ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో గ్రామ స్థాయిలో విఓఏలు అతి తక్కువవ వేతనంతో పని చేస్తున్నారని, వారి సమ స్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిం దన్నారు. పనికి తగిన గుర్తింపు వేతనం ఇవ్వడంలేదన్నారు.ప్రభుత్వం స్పందించి విఓఏలను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని లేకుంటే పెద్ద ఎత్తున అందోళన ఉదృ తం చేస్తామన్నారు.ఉద్యోగ భద్రత కల్పించి పది లక్షల బీమా సౌకర్యాం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఓఏసంఘం నాయకులు చంద్రశేఖర్, సునీత, జ్యోతి తదతరులు పాల్గొన్నారు.

## కొంశట్‌పల్లిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

**మర్పల్లి ఎప్రిల్ 26 ప్రభాతవార్త :**

మర్పల్లి మండలంలోని కొంశట్టిపల్లి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు నాయబ్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ,రాష్ట్ర, జిల్లా స్థాయి సంఘనాయకులు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ చేశారు గత రెండు రోజులుగా గ్రామంలో ఎల్లమ్మ దేవతఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ధూప దీప నైవేద్యాలు బోనాలతో గ్రామంలో పండుగ శోభను సంతరించుకుంది ఉత్సవాల ఆనంతరం ఏర్పాటు చేసిన గౌడ సంఘం సమావేశంలో జాతీయగౌడ సంఘం అధ్యక్షులు రామాగౌడ్ మాట్లాడుతూ అనగారిన జాతిని మేలుకొలిపెందుకు రాజాధికారమే లక్ష్యంగా నైజాములతో పోరాడినవ్యక్తి పాపన్నగౌడని ఆయన ఆశయ సాధనకు అందరం కృషిచేయాలని అన్నారు తక్కువ సైన్యంతో తెగించి పోరాడి రాజ్యలను కైవసం చేసుకున్న మహనీయుడని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత మర్పల్లి మం డలంలోని కొంశట్‌పల్లికి దక్కుతుందని ఈస్ఫూర్తితో ప్రతి మండలంలో ప్రతి గ్రామం లో పాపన్నగౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. గౌడ కులస్తు లు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదుగాలని నిస్సార్థంతో పలువురికి చేయుతనివ్వాలని ఆయన కొరారు అందరు ఐక్యతతో ఉన్నప్పుడు అభివృద్ధి సాధ్య మన్నారు గౌడ సంఘ రాష్ట్రఅధ్యక్షులువెంకన్నగౌడ్ మాట్లాడుతూ అందరి సహకారం తో వికారాబాద్ జిల్లాలో గౌడ సంక్షేమ అధ్యక్షులుమాట్లాడుతూ వసతి గృహాన్ని ఏర్పాటు చేసుకొని బీదల పిల్లలకు చేయూతనివ్వలని దానికోసం అందరం కృషి చేయాలని ఆయన అన్నారు మర్పల్లి మండల కేంద్రంలో కూడా విగ్రహాన్ని ఏర్పాటు

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

చేస్తామని నాయబ్‌గౌడ్ తెలిపారు ఈసమావేశంలో ప్రబాకర్‌గౌడ్ నాగెందర్‌గౌడ్ తుల్జారాంగౌడ్ రమేశ్‌గౌడ్ సంగప్ప బలరాంగౌడ్స్,నవీన్‌గౌడ్ రాజుగౌడ్ వికారాబాద్ నవాబ్‌పెట బంట్వారం మొమిన్‌పేట్ కోహీర్‌సదాశివపేట్ మండలాలనుండి పలు వురు హాజరైనారు.

## సీపీఆర్‌తో ప్రాణం కాపాడవచ్చు : వైస్ ఎంపిపి రాజేష్‌పటేల్

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్

**కొందుర్గు, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త) :**

గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు ఊపిరితిత్తులు శ్వాస తీసుకోవడం అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ద్వార మనిషి సాధారణ స్థితిలోకి వచ్చి ప్రాణం కాపాడుకుతుందని వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు ఏర్పాటు చేసిన సీపీఆర్ హృదయ శ్వాస కోశ పునరుజ్జీవ చర్య అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅ తిథిగా హాజరై ప్రసంగించారు. స్థానిక డాక్టర్ అమృత జోసెఫ్ సీపీఆర్ ఏలా చేయాలని డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఎంపీడీఓ డాక్టర్ ఆంజనేయులు, ఎంపీఓ లాలయ్య, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, శరీఫా జహంగీర్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి చేయాలి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గండ రాజేశ్వర్**

**కొడంగల్,ఏప్రిల్ 26ప్రభాతవార్త**

బహుజన సమాజ్‌వాదీ పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గండ రాజేశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక ఐబిలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ అంగడిరైచూర్ నర్మదకిష్టప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్ య అతిధిగా హజరై మాట్లాడారు. ఏప్రిల్ 7న హైద్రాబాద్‌లో నిర్వహించే సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యక ర్తలను తరలించేలా ఏర్పాటు చేస్తు సభ విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలని సూ చించారు.సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మయావతి హజరుకానున్నారని తెలిపా రు. అలాగే కొడంగల్ నియోజకవర్గంలో గ్రామస్థాయి,బూతుస్థాయిలో బీఎస్పీని బలోపే తం చేయాలని సూచించారు.సమావేశంలో పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఈస్వప్ప,కుర్వ రాములు,పురుషోత్తం,సురేష్,వెంకటేష్,ధశరత్,అంజి,వెంకట్రాములు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొడంగల్,ఏప్రిల్ 26ప్రభాతవార్త :** కొడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామ సర్పంచ్ సయ్యద్ అంజద్ కుమారుడిని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరామర్శిం చారు.హైద్రాబాద్‌లోని కృష్ణ చిన్నపిల్లల ఆసుపత్రిలో బాలుడు చికిత్స పొందుతున్న విష యం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం ఆసుపత్రికి చేరుకొని బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాలుడికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించా రు.ఎమ్మెల్యే వెంట కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,బొంరాస్‌పేట్ పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డిలు ఉన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు

విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత పత్యనాయక్

**ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరిని చూసి ఓర్వలేక బిజేపిపార్టీ అసత్యపు ప్రచారాలకు తెర లేపిందని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్ ఆరోపించారు. హనుమంతుడి చిత్రపటం తొలగింపుపై బిఆర్ఎస్‌పై నిందలు మోపేందుకు బీజేపీ కుట్రలకు పాల్పడుతుందని ఆయన వివరించారు. హనుమంతుడి ప్లెక్సితో రాజకీయం చేసేందుకు ఆపార్టీ నీచరాజకీయాలకు ఒడిగడుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని, రాజకీయ లబ్ధి కోసం దేవుళ్ళను వాడుకోదని బుధవారం ఆమనగల్లు పట్టణం లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి పత్యనాయక్ తెలిపారు. విలేకరుల సమావేశంలో వస్పుల సాయిలు, పూసలి సత్యం, వంకేశ్వరం భీమయ్య, మల్లేశ్‌నాయక్, దేరంగుల వెంకటేశ్, పూసలి భాస్కర్, రమేశ్‌నాయక్, వడ్డెమోని శివకుమార్, లండం యాదయ్య, జంతుక కిరణ్, కొమ్ము ప్రసాద్, భయ్యా దేవంద్ర తదితరులు పాల్గొన్నారు.

### సీపీఆర్‌తో నిండు జీవితాన్ని కాపాడవచ్చు

బొమ్మ ద్వారా సీపీఆర్ పద్ధతిపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

**కొడంగల్,ఏప్రిల్ 26ప్రభాతవార్త**

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ పద్ధతిన పాటించి నిండు జీవితాన్ని కాపాడొచ్చని కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రి మెడిక ల్ ఆఫీసర్ డాక్టర్ వజియొద్దిన్,బొంరాస్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అఫీసర్ డాక్టర్ హేమంత్‌లు పోలీసులకు అవగాహన కల్పించారు.బుధవారం స్థానిక సీహెచ్‌సీ ఆసుపత్రిలో వైద్య బృంధం సీపీఆర్ ద్వారా ప్రాణాన్ని కాపాడే పద్ధతులను వివరించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ పద్ధతిలో భాగంగా రెండు విధానాలను పాటించి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ముందుగా వ్యక్తి నాడి పరిస్థితిని పరిశీలించాలని,నాడీ వ్యవస్థ పినచేయని పరిస్థితుల్లో గుండెకు సీపీఆర్ పద్ధతి ద్వారా ఒత్తిడిని కలిగిస్తే ఆగిపోయిన గుండెకు సరైన రక్త ప్రసరన జరిగి మళ్ళీ గుండె కొట్టుకునే అవకాశం ఉం టుందని తెలిపారు.అలాగే నోటి ద్వారా శ్వాసను అందించాలని తెలిపారు. సీపీఆర్ పద్ధతిని చేపట్టిన అనంతరం వ్యక్తికి ఎటువంటి చికిత్సను అందించా లో బొమ్మను ఉపయోగించి ప్రత్యక్షంగా చూపించారు.కార్య క్రమంలో సీఐ శంకర్,కొడంగల్,దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ ఎస్సైలు రవిగౌడ్,రమేష్‌కుమార్, శంకర్‌లతో పాటు వైద్యసిబ్బంది,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆన్‌లైన్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

**బొంరాస్‌పేట్,ఏప్రిల్26,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం రేగడిమై లారం గ్రామంలో ఆన్లైన్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శంకర్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందితో కలిసి అన్లైన్ మోసాలు,రోడ్డు భద్రత తదితర అంశాలపై తీసుకోవాల్సిన జా గ్రత్తలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.ప్రజలు తమమొబైల్‌కు వచ్చే లింక్‌లు ఓపెన్ చెయ్యరాదు,ఓటీపిలను ఇతరులకు షేర్ చేయ్యరాదని అన్నా రు.రైతులు రుణాల చెల్లింపులో ఎవ్వరైన ఒత్తిడికి గురిచేస్తే తన దృష్టికి తీసు కురావాలని ఎస్ఐ రైతులకు సూచించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కుగా యు వకులు అతివేగం,హెల్మేట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని అన్నారు.వాహనదారులు సరైనపత్రాలతో పాటుగా భద్రత నియమాలు పాటించాలని లేదంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.పేకాట అడటం,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటివి ఎవ్వరైన చేస్తే తనకు సమాచారం అందించాలని ఎస్ఐ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు ఆదరణ

**చౌడపూర్ ఏప్రిల్26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపాల్ గ్రామం లో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ నినాదంతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టికి పూర్వవైభవం తెస్తామని,పార్టీ సభ్యత్వాలకు ప్రజాదరణ లభిస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు మాసయ్య తెలిపారు.సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రెండు లక్షల ఆరోగ్య బీమా కూడా వర్తిస్తుందని సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగిస్తామని తెలిపారు.

## క్రీడలతో స్నేహబంధం పెరుగుతుంది

క్రీడాకారులలతో కరచాలనం చేస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 26,(ప్రభాతవార్త):**

క్రీడలతో స్నేహా బందం పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు తమ గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, మల్లెష్‌గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి తడిసిన ధాన్యం రైతులకు ఇబ్బందులు

తడిసిన ధాన్యంను పరిశీలిస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,ఏప్రిల్26,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా మంగళవారం నాడు రాత్రి కురిసిన భారీ వర్షంతో రైతుల ధాన్యం తడిసిపోయింది.మెట్లకుంట గ్రామంలో రైతులు వరి ధాన్యం కోతలు నిర్వహించి అరబెట్టికొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే స్థలం లో నిల్వఉంచడంతో భారీవర్షం కురువడంతో ధాన్యం మొత్తం నీటిపాలైం దనిరైతులు తమ అవేదనను వ్యక్తం చేశారు.కోతలు ప్రారంభమై పదిరోజులు అవుతున్న కూడా ప్రభుత్వం నేటికి కొనుగోలుకేంద్రాలను ప్రారంభించడంలే దని,తమకు తీవ్రిబ్బందులు పడుతున్నమని అన్నారు.రైతులకు ఇబ్బందులు లేకుండా వర్షంకు తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు.వర్షంకు తడిసిన ధాన్యంను మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు పరిశీలించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు అమలుకు చర్యలు తీసుకోవాలి

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి బుస్స చంద్రయ్య**

**కొడంగల్,ఏప్రిల్ 26ప్రభాతవార్త**

అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్,మినీ అంగన్‌వాడీ వర్కర్లకు గ్రాట్యూటీపైన సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అర్హతపైన గత సంవత్సరం ఏప్రిల్‌లో అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించి సంవత్సరం గడుస్తున్నది పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులను తప్పనిసరిగా కార్మికులుగా పరిగణించాలని, గ్రాట్యూటీ చెల్లింపు చట్టం 1972 ప్రకారం గ్రాట్యూటీకి అంగన్‌వాడీ ఉద్యో